క్లుప్తంగా

ఇద్దరు ఎస్‌ఐలకు పోస్టింగ్‌లు

నగరంపాలెం: జిల్లాలోని ఇద్దరు ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న కె.తరంగిణిని కొల్లిపర పోలీస్‌స్టేషన్ (పీఎస్)కు, డి.అంజనేయులును పట్టాభిపురం పీఎస్‌కు బదిలీ చేశారు.

కబ్జాపై చర్యలు తీసుకోవాలి

గుంటూరు వెస్ట్: బలిపర్రులోని దళితులకు సంబంధించిన భూములను కబ్జాచేయడమే కాకుండా తమను అధికారులు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని దళిత సంఘం నాయకులు సోమవారం స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని దళిత సంఘం నాయకుడు వాసు తెలిపారు. గుంటూరు ఆర్డీఓ ప్రభాకర రెడ్డి, డీఆర్వో చంద్రశేఖరరావు దళితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

చిరస్మరణీయుడు నాజర్

లక్ష్మీపురం: ప్రాచీన జానపద కళారూపమైన బుర్ర కథకు కొత్త జీవం పోసి మెరుగులుదిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావభావాలతో ఎన్నో ప్రదర్శనలిచ్చిన నాజర్ బుర్రకథ పితామహుడిగా చిరస్మరణీయులని ఆవగాహన సంస్థ సీనియర్ సభ్యులు ప్రజా నాట్యమండలి జాతీయ కార్యదర్శి గని అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన సోమవారం షేక్ నాజర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 'కరెంట్ పారడైమ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ అనలిటికల్ టెక్నిక్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను సోమవారం వీసీ ఆచార్య పి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదస్సు డైరెక్టర్ డాక్టర్ కె.ప్రవల్లిక మాట్లాడుతూ మార్చి 14,15 తేదీలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.ప్రమీల రాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ. శ్రీనివాస రెడ్డి, ఫార్మసీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఓ. రవిశంకర్ రెడ్డి, డాక్టర్ యం అన్నపూర్ణ, డాక్టర్ కే సుజానా, డాక్టర్ షేక్ మాసుమ్మ, డాక్టర్ పి రవి, కె. విజయ కిషోర్, డాక్టర్ గాయత్రి రమ్య, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ సి.హెచ్.సజని తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసం

గుంటూరు ఈస్ట్: ఆన్‌లైన్ మోసంపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసుల కథనం ప్రకారం మహాత్మా గాంధీనగర్‌లో నివాసించే సూర్యదేవర నాగలింగేశ్వరరావు తన సెల్‌లో ఎనీడెస్క్ యాప్ డౌన్‌లోడ్ చేసిన సమయంలో లింకులు వచ్చాయి. అందులో అడిగిన వాటికి వివరాలు తెలిపారు. అనంతరం కొంత సేపటి తరువాత నాగలింగేశ్వరరావు ఖాతాలోని రూ. 70 వేలు విత్‌డ్రా అయ్యాయి. బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్‌గాంధీనగర్‌లో చోరీ

గుంటూరు ఈస్ట్: ఇంట్లో చోరీ ఘటనపై పాతగుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం రాహుల్‌గాంధీనగర్ 5వ లైనులో నివాసించే కరణం లక్ష్మీకాంతారావు ఈనెల 17వ తేదీ ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలసి ఊరు వెళ్లారు. 18వ తేదీ తిరిగి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా అరసవల్లి బంగారు ఆభరణాలు, కొంత వెండి సామగ్రితోపాటు, రూ. 20 వేలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించి బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు షాపుల్లో చోరీ

గుంటూరు ఈస్ట్: రెండు షాపుల్లో చోరీ ఘటనపై లాలాపేట పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసుల కథనం ప్రకారం పాత బస్టాండ్ సమీపంలోని ఎస్టేట్ కాంప్లెక్సు సమీపంలో ఉన్న ఆభ్రల సురేష్‌బాబు షాపులో, జి.చరణ్‌కు చెందిన షాపులో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి ఆభ్రల సురేష్‌బాబు షాపులో రూ. 3,500లు నగదు, చరణ్ షాపులో రూ. 5 వేలు నగదు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

60 శాతం కేటాయించడం చారిత్రాత్మకం

నెహ్రూనగర్: పాలన వ్యవస్థలో కీలకమైన చట్ట సభలలో దేశంలోనే తొలిసారిగా 60 శాతం ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటాయించడం చారిత్రాత్మకమైన రాజకీయ విధాన నిర్ణయం అని ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓబీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు శాసనమండలి సీట్ల కేటాయింపులో 70% అవకాశం కల్పించడం సాహసోపేతమైన రాజకీయ నిర్ణయమని, గతంలోనూ రాజ్యసభలో సైతం బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం సామాజిక న్యాయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు.

పార్టీలకు అతీతంగా నగరాభివృద్ధి

- నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు
- రింగ్ రోడ్డు – మౌర్య కన్వెన్షన్ రహదారి విస్తరణకు శ్రీకారం


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ కావటి, ఎమ్మెల్యే మద్దాళి గిరి

నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): పార్టీలకతీతంగా గుంటూరు నగరాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గుంటూరు నగరంలోని 42వ డివిజన్‌లోని జేకేసీ కాలేజ్ రోడ్ రింగ్ రోడ్డు నుంచి మౌర్య కన్వెన్షన్ వరకు రోడ్ విస్తరణ, బీటీ రోడ్ నిర్మించేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు మాట్లాడుతూ గుంటూరు నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా గుంటూరు నగరంలో అనేక ప్రధాన రహదారులను విస్తరణ చేస్తున్నామన్నారు. దానిలో భాగంగానే ప్రస్తుతం గుంటూరు నగరంలోని 42వ డివిజన్ నందలి జేకేసీ కాలేజ్ రోడ్డును 1.83 కోట్లతో విస్తరించి బీటీ రోడ్డు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. అంతేకాక గుంటూరు నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులను కుల, మత, పార్టీలకతీతంగా వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. నగరాభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు పనులు నిర్వహిస్తామని తెలియచేశారు.

పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నామని, ప్రస్తుతం గుంటూరు నగరంతో పాటు, నగర పాలక సంస్థ విలీన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టు సంస్థ వారు టెండర్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేయాలని, అధికారులు కూడా అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాం ప్రసాద్, అందుగుల సంతోష్, వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ బోగసం ప్రసాద్, చల్లా కేశిరెడ్డి, ఈశు సుందర్రామిరెడ్డి, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

దివ్యాంగ ఉద్యోగులకు తీపికబురు

- ముఖ ఆధారిత హాజరు నుంచి మినహాయింపు
- జేసీ రాజకుమారి వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: సీఎఫ్ఎంఎస్ పద్దు ద్వారా జీతం పొందే ప్రతి ఉద్యోగి తప్పని సరిగా ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్‌లో నమోదై ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలని అయితే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు మినహాయింపు నిచ్చిందని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో జేసీ మాట్లాడుతూ డీడీఓలు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. యాప్‌లో ఎర్రర్‌కు ఆటంకేన్స్‌కు సంబంధించిన చెప్పారు. సీఎఫ్ఎంఎస్‌తో లింక్ అయిన మొబైల్ నెంబర్‌తో ఎంరోలమెంట్ అయిన ఎర్రర్ అవ్వొచ్చని చెప్పారు. పాత నెంబర్ అందుబాటులో లేకపోతే కొత్త నెంబర్ ద్వారా ఎర్రర్ చేసుకోవచ్చని చెప్పారు. సమస్యలను ఎపిఎస్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళితే పరిష్కారమవుతుందన్నారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డీఎంఎ ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖాధికారి రంగనాథ్ బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

24, 25వ తేదీల్లో ఫార్మసీ విద్యార్థులకు క్రీడా పోటీలు


స్పోర్ట్స్‌మీట్ బ్రోచర్లు విడుదల చేస్తున్న జూపూడి రంగరాజు, నాగభూషణం, రవికుమార్

గుంటూరు ఎడ్యుకేషన్: నాలుగు జిల్లాల పరిధిలోని ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు ఈనెల 24,25వ తేదీల్లో స్వర్ణ పేరుతో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు హిందూ ఫార్మసీ కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు తెలిపారు. అమరావతిరోడ్డులోని కళాశాలలో సోమవారం క్రీడా పోటీల బ్రోచర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ గుంటూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని ఫార్మసీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, క్యారమ్స్, చెస్, షార్ట్‌పుట్ పోటీలను నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈనెల 24న ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించనుండగా, 25న జరిగే ముగింపు కార్యక్రమానికి ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి. రాజశేఖర్ రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ పి.సీతారామయ్య, పీడీ సీహెచ్ అజిత్‌బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే బీసీలకు సముచిత స్థానం

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏసురత్నంకు ఘనస్వాగతం


ఏసురత్నంను అభినందిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నేతలు

పెదకాకాని: బీసీలకు సముచిత స్థానం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రగిరి ఏసురత్నంను ప్రకటించిన అనంతరం తాడేపల్లి నుంచి గుంటూరు నగరానికి వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. రాత్రి పెదకాకాని వై.జంక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాతో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఏసురత్నంను కలసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ.. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీలో తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. గుంటూరు తూర్పు వైఎస్సార్ సీపీ నాయకులు నూరి ఫాతిమా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

నెహ్రూనగర్: నగరంలో మెరుగైన తాగునీటి సరఫరా జరిగేలా, ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల కోసం ఈ నెల 22, 23 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం తెలిపారు. నెహ్రూనగర్ రిజర్వాయర్ నుంచి హెచ్.ఎల్.ఆర్‌కు తాగునీరు సరఫరా ప్రస్తుతం 800 ఎం.ఎం.డయా పి.ఎస్.సి.పైప్ లైన్ ద్వారా జరుగుతుందని, దాని స్థానంలో మెరుగైన తాగునీరు అందించేందుకు 900 ఎం.ఎం.డయా పైప్ లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, అందులో భాగంగా సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద, హెచ్.ఎల్.ఆర్. కాంపౌండ్ వద్ద పాత లైన్ నుంచి నూతన లైన్‌కు ఇంటర్ కనెక్షన్ పనులు 22వ తేదీ బుధవారం ఉదయం సరఫరా తరువాత ప్రారంభించి 23వ తేదీ గురువారం సాయంత్రానికి పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని చెప్పారు. పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనుల వలన నగరంలోని లక్ష్మీపురం, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, ఏటీ అగ్రహారం, మార్కెట్ యార్డ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కోర్ట్ కాంపౌండ్, కేవీపీ కాలనీ, విజయ్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధీ నగర్, బొంగరాల బీడు, వసంతరాయపురం, శారదా కాలనీ రిజర్వాయర్ ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం వరకు పూర్తిగా తాగునీటి సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. 24వ తేది శుక్రవారం ఉదయం నుంచి తాగునీటి సరఫరా యధావిధిగా జరుగుతుందన్నారు.

బాలోత్సవ భాగస్వాములకు అభినందన సభ


విద్యార్థులు, ప్రతినిధులతో ఎమ్మెల్సీ

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో ఇటీవల నిర్వహించిన గుంటూరు జిల్లా బాలోత్సవాన్ని విజయవంతం చేసిన వివిధ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సోమవారం అభినందన సభ నిర్వహించారు. బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా బాలోత్సవానికి కన్వీనర్లుగా వ్యవహరించిన ఎం. బోసుబాబు, కేడీఎస్ దుర్గాప్రసాద్, చావా శ్రీనివాస్, కుర్రా శ్రీనివాస్‌తో పాటు వలంటీర్లుగా సేవలు అందించిన ప్రభుత్వ మహిళా కళాశాల, చలపతి ఫార్మసీ కళాశాల విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాలోత్సవ కార్యదర్శి వి.ప్రసాద్, ప్రతినిధులు ఈ. అనిల్‌కుమార్, టి.జానీబాబు, జె. వెంకటరావు, బి. శంకరసింగ్, టీచర్ రమేష్, డాక్టర్ ఏ. సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి చేస్తా

- నూతన తాగునీటి పైపులైన్లకై రూ.49 లక్షలతో అంచనాలు
- 'డయల్ యువర్ కార్పొరేటర్'కు విశేష స్పందన


ఫిర్యాదులు వింటున్న కార్పొరేటర్ రమణ

నగరంపాలెం: నగర పరిధిలోని మిగతా డివిజన్లకంటే 18వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ అన్నారు. శ్రీనివాసరావు పేట ఆరోవీధిలోని తన కార్యాలయంలో సోమవారం 'డయల్ యువర్ కార్పొరేటర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగగా, దాదాపు ఇరవై మందికి పైగా ఫోన్లు చేసి వారి సమస్యలను విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా డివిజన్‌లో తాగునీటి సరఫరాపై ఎక్కువ మంది మాట్లాడారని పేర్కొన్నారు. నల్లపై ఏళ్ల క్రితం నాటి నీటి పైపులైన్లు కావడంతో, లీకేజీలు ఏర్పడి మంచి నీళ్లు మురికి వాసనతో కలుషితంగా వస్తున్నాయని తెలిపారు. దీంతో నీళ్లు తాగలేకపోతున్నట్లు పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనికిగాను ఆయన బదులిస్తూ.. తాగునీటి సమస్యలపై గతంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాలకులకు విన్నవించినట్లు ఆయన గుర్తుచేశారు.

వేడుకగా నాగేశ్వరస్వామి రథోత్సవం


కల్యాణమూర్తులను రథం వద్దకు తీసుకొస్తున్న అర్చకులు, పక్కన ఎమ్మెల్యే కిలారి


పుర వీధుల్లో రథోత్సవం

చేబ్రోలు: ప్రసిద్ధి చెందిన చేబ్రోలులోని గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి రథోత్సవం సోమవారం స్థానిక పుర వీధుల్లో అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల హర నామస్మరణతో గ్రామం మారుమోగింది. సుమారు వందేళ్ల నాటి భారీ రథంపై గంగాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి కల్యాణమూర్తులను చక్కెర, గంటలు, భక్తుల జయ జయ ధ్వానాల మధ్య తరలించారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథాన్ని లాగి, ప్రధాన రహదారుల్లో భక్తులతో కలసి నడిచారు. పాత పోలీసు స్టేషన్ సమీపంలో కొద్ది సేపు రథాన్ని ఆపి గంగానమ్మ తల్లికి పూజలు చేశారు. చేబ్రోలు పరిసర గ్రామాల మహిళలు, పిల్లలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- నిర్దేశిత గడువు విధించండి
- నగర కమిషనర్ కీర్తి చేకూరి


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: ప్రజల నుంచి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన, సచివాలయ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. తొలుత సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ జాబు చార్ట్ ప్రకారం ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అడ్మిన్ కార్యదర్శులు ఆస్తి, ఖాళీ స్థల పన్నులను నూరు శాతం వసూలు చేయాలన్నారు. ప్లానింగ్ కార్యదర్శులతో సమస్యలను వేసుకుంటూ రివ్యూ పూర్తి చేయాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 35 ఫిర్యాదులు అందాయని ఆమె వివరించారు.

కార్మికులకు అండగా ఉంటాం



నెహ్రూనగర్: నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులకు అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య విభాగ కార్మికురాలు భర్తకు ఎక్స్ గ్రేషియా చెక్కుని సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. ప్రజారోగ్య విభాగంలో ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహించే బత్తుల సుగుణ ఇటీవల కాలంలో మరణించారని, తన భర్త రవిచంద్రకు ఎక్స్ గ్రేషియా రూ.2 లక్షల చెక్కు అందించామని తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ నుంచి అందాల్సిన పరిహారాలు, పీఎఫ్ కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగ సూపరింటెండెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ భానుప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తాం


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముస్తఫా

- ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా
- 17వ డివిజన్‌లో గడప గడపకు కార్యక్రమం

నెహ్రూనగర్: తూర్పు నియోజకవర్గంలోని 17వ డివిజన్ శివారు ప్రాంతంలోని గాంధీనగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండటం, మురుగుతో నిండి ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక వాసులు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం 17వ డివిజన్‌లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గాంధీ నగర్‌లో శివారు కాలనీల్లో రోడ్లు, కాలువలు లేవని, ఖాళీ స్థలాలు కూడా ఎక్కువగా ఉండటంతో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగిపోతున్నాయని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలువల నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశామని, దశల వారీగా రోడ్లు నిర్మిస్తామన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు హెచ్చరిక నోటీసులు జారీచేయాలని, దోమల వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client Babu Prasad .M, S/o. Prasada Rao, Behind Reliance Smart, Nagaram Palem, Guntur Dt. Andhra Pradesh-522 004 Notice to be given to general public that my client intended to purchase an extent of 546 Sq. Yds. in D.No.212/1 of Pedapalakaluru, (v)Guntur Dt. from 1. Bollisetty Anuradha, W/o.Kameswara Rao and 2.Bollisetty Lakshmi Harika D/o.Kameswara Rao represented by Bollisetty Anuradha D/o. Kameswara Rao for valid consideration. Hence whoever has any right, title, or objections over the schedule property are informed to please come forward to the following address with proof of correct documentary evidence within two days from the date of this notice. Otherwise my client will not bind for further claims after the notice period. The schedule property is given below. All the part and parcel of the property situated in Guntur Dt. Nallapadu Sub-Dt. out skirts of Pedapalakaluru, within the limits of Gorlavaripalem(v), at present Pedapalakaluru out skirts, within the limits of Adavitakkellapadu Gram Panchayath, at present within the limits of Guntur Municipal Corporation, in D.No. 212/1 of Pedapalakaluru(v), an extent of Ac. 0.90 cents of land in which an extent of Ac. 1.00 cents of land in which some site leaving of site for road widening in remaining site plot No.3 of private plan having an extent of 546 Sq.Yds. of vacant site is being bounded by: East:Plot No.456, South:Plot No.157, West:plot No. 286, North:Road, 57 Within these boundaries an extent of 546 Sq. Yds. or 456.51 Sq.mts of vacant site along with all easements and appurtenances.

K. PRAMEELA, Advocate
Door No.4-18-29, Chandramouli Nagar, Guntur-7, Cell:9985037449 / 9652570325

మరో పది మొబైల్ ఫోన్లు అందజేత

పోలీసుల వాట్సాప్ నంబర్‌కు విశేష స్పందన


బాధితులకు మొబైల్‌ఫోన్లను అప్పగించిన ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్, ఏఎస్పీ సుప్రజ, ఎస్‌బి వెంకటకృష్ణ

నగరంపాలెం: పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు పోలీసులు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే పదుల సంఖ్యలో బాధితులకు ఫోన్లను అప్పగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం ఉమ్మడి జిల్లాలోని పది మంది బాధితులకు గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల సౌకర్యార్థం గత నెల 28న గుంటూరు జిల్లా పోలీసులు వాట్సాప్ నంబర్ 86888 31574ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వేల్లో ఖరీదు చేసే మొబైల్‌ఫోన్లను అప్పగించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

నా బిడ్డని కాపాడండి!

- 18 ఏళ్ల కుమారుడికి గుండె జబ్బు
- స్పందనలో విన్నవించిన తండ్రి


సాయం చేస్తున్న సాదిక్

గుంటూరు వెస్ట్: ఎదిగే బిడ్డలను చూసి తల్లిదండ్రులు ఎంతో పొంగిపోతారు. అనేక కష్టనష్టాలకోర్చి పెంచిన బిడ్డలకు ఏ కష్టం రాకుండా ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది. అయితే అహ్మద్ విషయంలో ఇది జరగలేదు. విధి దారుణంగా వెక్కిరించింది. ఫలితం 18 ఏళ్ల కుమారుడు తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధితో రోజురోజుకు క్షీణించిపోతున్నాడు. వివరాల్లోకి వెళితే...

స్థానిక బ్రాడీపేటలో షేక్ అహ్మద్ ద్విచక్ర వాహనాలు రిపేర్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి కుమార్తె, కుమారుడు సాదిక్ సంతానం. సాదిక్‌కు ఆరేళ్ల వయస్సులో గుండె సమస్య వచ్చి హైదరాబాద్‌లోని నిమ్స్‌లో బైపాస్ సర్జరీ చేయించారు. ఆ సమయంలో వైద్యులు సాదిక్‌కు యుక్త వయస్సు రాగానే మరో స్టెంట్ వేయాల్సి ఉంది... దీనికి తప్పక వేయాలని వైద్యులు చెప్పారు సాదిక్‌కు కొన్ని నెలలుగా మళ్లీ ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో సాదిక్ తండ్రి అహ్మద్ విజయవాడలోని ఆంధ్ర హాస్పటల్‌లో చూపించారు. స్టెంట్ ఒక్కటే సరిపోదని పేస్ మేకర్, బైపాస్ సర్జరీ కూడా చేయించాలని, ఇది అత్యంత క్లిష్టమైన సర్జరీ అని చెప్పారు. దీనికి సుమారు రూ.8 లక్షలు ఖర్చవుతుందన్నారు. దీంతో అహ్మద్ తన కుమారుడిని ఎలాగైనా బతికించమని సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో జేసీ జి.రాజకుమారిని వేడుకున్నారు.

భాషానువాదంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు


పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకిస్తున్న ప్రిన్సిపాల్ వీఆర్ జ్యోత్స్నకుమారి

గుంటూరు ఎడ్యుకేషన్: భాషానువాద నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి పేర్కొన్నారు. సాంబశివపేటలోని మహిళా కళాశాలలో 'అనువాదము- సమస్యలు-పరిష్కారాలు' అనే అంశంపై విద్యార్థినులకు ఐదు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈసందర్భంగా జ్యోత్స్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా అనువాదం, పరిచయం, ఆవశ్యకతపై రాష్ట్ర సమాచార కమిషనర్ శ్యామ్యూల్ జొనాధన్, సామాజికశాస్త్ర అనువాదంపై డాక్టర్ వేణుగోపాలరావు, అనువాదం–పరిభాషపై తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఇ. సురేష్‌కుమార్, సాహిత్యానువాదంపై డాక్టర్ దివ్య కిషోర్ తదితరులు ప్రసంగించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(గుంటూరు వెస్ట్)
9912220356
Office mail : sakshigntadvt@gmail.com